సాధారణ ఉప్పు, దాని సంఘటిత మూలకాలు

హైడ్రోజన్ క్లోరైడ్ (HCl)

- హైడ్రోజన్ క్లోరైడ్ వాయువుని నీటిలో కరిగిస్తే ఏర్పడే ఆమ్లం?

జ. హైడ్రోక్లోరిక్ ఆమ్లం

- పారిశ్రామికంగా హైడ్రోజన్ క్లోరైడ్‌ను తయారు చేయడానికి కావాల్సిన పదార్థాలు?

జ. హైడ్రోజన్, క్లోరిన్ వాయువులు

- ప్రయోగ శాలలో HCl ను ఏవిధంగా తయారు చేస్తారు?

జ. సోడియం క్లోరైడ్‌తో గాఢ H_2SO_4 చర్యనొందించడం ద్వారా

- హైడ్రోజన్ క్లోరైడ్‌ను గాలి ఊర్ధ్వముఖ స్థాన చలనం ద్వారా సంగ్రహిస్తారు, ఎందుకు?

జ. HCl గాలి కంటే బరువైనదవ్వడం వల్ల.

- అతి ఘాటైన వాసన ఉన్న వాయువు, పీలిస్తే దగ్గొచ్చే వాయువు?

జ. HCl వాయువు

- హైడ్రోజన్ క్లోరైడ్ దేనితో కలిసి చిన్న ఆమ్ల బిందువులను ఏర్పరచి పొగలా కనిపించేలా చేస్తుంది?

జ. నీటి ఆవిరితో

- గది ఉష్ణోగ్రతా పీడనాల వద్ద 1 మి.లీ. నీటిలో కరిగే HCl వాయువు పరిమాణం?

జ. 158 మి.లీ.

- HCl ఫౌంటేన్ ప్రయోగం ద్వారా గమనించే అంశాలు?

జ. HCl నీటిలో ఎక్కువగా కరుగుతుంది. దీనికి ఆమ్ల గుణం ఉంటుంది.

- ఓ ద్రావణంలో ముంచిన గాజు కడ్డీని HCl వాయువుకు దగ్గరగా పెడితే తెల్లని పొగ ఇచ్చే అమ్మోనియం క్లోరైడ్‌ను ఏర్పస్తుంది. ఆ ద్రావణం పేరు?

జ. అమ్మోనియం ద్రావణం

- HCl, సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణంతో చర్య చెందినప్పుడు దేనిని ఏర్పరుస్తుంది?

జ. ఉప్పు

- ఉప్పు రసాయన నామం?

జ. $NaCl$(సోడియం క్లోరైడ్)

- సిల్వర్ క్లోరైడ్ అవక్షేపం రంగు?

జ. తెలుపు

- హైడ్రోజన్ క్లోరైడ్ నీటి ద్రావణాన్ని ఎలా పిలుస్తారు?

జ. హైడ్రో క్లోరిక్ ఆమ్లం.